# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 331 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.30.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# నూగురు వెంకటాపూరం భూదందా...?

**బాధిత జర్నలిస్టుకు తక్షణ న్యాయం చేయాలి..!**
**పట్టాభిషేకం న్యాయానికా? అన్యాయానికా?**
**న్యాయమగు మార్గమున నడచినవారికి అసత్యమును కట్టి ఎఱుగదు లోకము" వేమన**
**అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు చుంచు కుమార్**

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

ములుగు జిల్లా నూగురు వెంకటాపురం గ్రామంలో చోటుచేసుకున్న భూదందా ఒక జర్నలిస్టును న్యాయపోరాటానికి నిలబెట్టింది. బాధితుడు బజ్జుర్ల శ్రీనివాస్, వృత్తిరీత్యా జర్నలిస్టుగా పనిచేస్తూ, దశాబ్దాలుగా నివసిస్తున్న ఇంటిని అక్రమంగా బజ్జుర్ల శారద స్వాధీనం చేసుకున్నారని ఆరోపిస్తున్నారు.

**ఘటన వివరాలు – ఏం జరిగింది?**

శ్రీనివాస్‌కు ఆయన నానమ్మ బజ్జుర్ల లక్ష్మీబాయి 2001లో వీలునామా ద్వారా ఆ ఇల్లు అప్పగించారు. కానీ 2017లో బజ్జుర్ల శారద తన అనుచరులతో కలిసి ఆయనపై దాడి చేసి ఆస్తిపత్రాలను లాక్కొంది. అప్పట్లో పోలీసుల విచారణలో శ్రీనివాస్ తన పత్రాలను తిరిగి పొందినప్పటికీ, అన్యాయం అక్కడితో ఆగలేదు.

తాజాగా, హైదరాబాద్‌లో ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకుని, శారద మరోసారి దాడి చేసి ఇంటిని స్వాధీనం చేసుకుంది. విలువైన సామాన్లు బయటకు విసిరేసి, ఇంటికి తాళం వేసింది. శ్రీనివాస్ ఇంటి ముందు నిలబడి కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది.

**పోలీసుల మౌనం – అధికారుల బాధ్యత ఏంటి?**

ఇల్లు స్వాధీనం చేసుకోవడమే కాదు, శ్రీనివాస్ విలువైన ఆస్తిపత్రాలు, నగదు, బంగారం, వెండి అన్నీ ఇంట్లోనే ఉండగా, శారద అక్రమంగా స్వాధీనం చేసుకుంది. ఊరి ప్రజల ద్వారా విషయం తెలిసిన శ్రీనివాస్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇలాంటి ఘోరమైన ఘటన జరగడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం. జర్నలిస్టులపై అక్రమ దాడులు పెరుగుతున్నా, పోలీసులు, రెవెన్యూ అధికారులు మౌనం వహించడం అత్యంత ఆందోళనకరం.

**జర్నలిస్టుల సంఘం గళమెత్తింది – ప్రభుత్వానికి ఉల్టిమేటం!**



**అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్రంగా స్పందిస్తూ,**

"బాధితుడికి తక్షణ న్యాయం జరిగేలా అధికారులు జోక్యం చేసుకోవాలి. జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయి. అక్రమ భూదందాలను ప్రోత్సహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు!"

**జర్నలిస్టు సంఘం నుంచి పలు డిమాండ్లు**

బజ్జుర్లల శారదపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ధ్వంసం చేసిన ఇల్లు తిరిగి అప్పగించి, నష్టపరిహారం అందించాలి

పోలీసులు, రెవెన్యూ అధికారులు విచారణ జరిపి బాధితునికి తక్షణ న్యాయం చేయాలి

అక్రమంగా స్వాధీనం చేసుకున్న విలువైన వస్తువులు తిరిగి



అందించాలి

**ప్రభుత్వానికి ప్రశ్న – న్యాయానికి అండగా నిలుస్తారా?**

ఒక జర్నలిస్టును తన స్వంత ఇంటి నుంచి బయటకు తోసేయడాన్ని అధికారులు చూస్తూ ఊరుకుంటారా? లేక బాధితుడికి తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారా?

"పాపముల పండిన చోట, ధర్మం ఉండదు ప్రజలే పోరాడితే, అక్రమ అధికారుల పాలన మారును!"

నంగారబెరి లంబాడా హక్కుల పోరాట సమితి హెచ్చరిక!

ఈ ఘటనపై నంగారబెరి లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ నాయక్ స్పందిస్తూ,

"ఇప్పటికైనా బాధిత జర్నలిస్టుకు తక్షణ న్యాయం జరగాలి. లేకపోతే, పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం!"

జర్నలిస్టులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి పోరాడుతున్నారు. అటువంటి వారి పట్ల అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే, ప్రజాస్వామ్య పునాది కదిలిపోతుంది!

**"న్యాయమే గెలవాలి, అన్యాయం కూలిపోవాలి!"**

## రాష్ట్ర ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నివాస్ న్యూస్ ఛానల్ చైర్మెన్ ప్రకాష్ జాదవ్

నివాస్ న్యూస్ ఖమ్మం


నివాస్ న్యూస్ ఛానల్ చైర్మెన్ ప్రకాష్ జాదవ్ జిల్లా రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజల జీవితాలు ఉగాది పచ్చడిలా షడ్రుచులతో నిండాలని, అందరూ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలుపుతూ..., అదేవిధంగా ముస్లిం సోదరీ సోదరులు ఆనందమయంతో కుటుంబ సమేతంగా



రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జస్టిస్ వర్మకు 'నో వర్క్' : సుప్రీంకోర్టు





నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. న్యాయవాదుల నిరసనల నేపథ్యంలో జస్టిస్ వర్మ బదిలీపై పునఃపరిశీలన జరుపుతానని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా వివిధ బార్ అసోసియేషన్లకు హామీ ఇచ్చి 24 గంటలు కూడా గడవక ముందే కేంద్రం ఈ నోటిఫికేషన్ జారీ చేయడం అనేకమందిని ఆశ్చర్యపరచింది. జస్టిస్ వర్మకు ప్రస్తుతానికి ఎలాంటి బాధ్యతలు అప్పగించవద్దని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సూచించినట్లు సుప్రీంకోర్టు శుక్రవారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేసింది.

## సిజీఎస్టీ అధికారులకు పండుగ సెలవులు లేవు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** న్యూఢిల్లీ: రంజాన్ రోజున కేంద్ర వస్తువులు మరియు సేవల పన్ను (సిజీఎస్టీ) అధికారులను తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదన వివాదాస్పదమైంది. సిజీఎస్టీ అధికారులు, ఉద్యోగులు మార్చి 29, 30 మరియు 31 తేదీలలో తప్పనిసరిగా పనికి హాజరు కావాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు ఆదేశించింది. రంజాన్ కు ముందు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి, ఇప్పుడు శని, ఆదివారాలు మరియు సోమవారాల్లో ఉద్యోగులు హాజరు కావాలని సూచించడం పూర్తిగా అసహజమైనది. ఆదివారం లేదా సోమవారం రంజాన్ జరుపుకుంటారు. దేశంలోని సిజీఎస్టీ కార్యాలయాల్లో ముస్లిం ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో



ఉన్నారు. సెలవు దినాన్ని పని దినంగా ప్రకటించడమే కాకుండా, ఈ రోజుల్లో ఎవరికీ 'సెలవు' ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం ఒక వింత సూచనను కూడా ఇచ్చింది.

## శ్రీ చైతన్య పాఠశాల ఖమ్మం 4 బ్రాంచ్ నందు ఘనంగా ఉగాది మరియు రంజాన్ సంబరాలు.





**నివాస్ న్యూస్ ప్రతినిధి**స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ఖమ్మం4 బ్రాంచ్‌నందు ఉగాది మరియు రంజాన్ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయకవేషాధరణాలలోపాఠశాలకు హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ రవి గారు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉగాది శుభాకాంక్షలను తెలియచేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిరహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జి స్వాతి గారు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీవిద్య గారు,డీజీఎం చేతన్ గారు,ప్రీ ప్రైమరీ కోర్డినేటర్ గౌతమి గారు, ప్రైమరీ కోర్డినేటర్ పార్వతి గారు, హై స్కూల్ కోర్డినేటర్ కృష్ణారావు గారు విద్యార్దులకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు.

## బంజారా భాషని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు





నివాస్ న్యూస్ ప్రతినిధి

గోర్ బోలీ (బంజారా బాష) ని రాజ్యాగంలోని 8 వ షేడ్యూల్ లో చేర్చాలని AIBSS రాష్ట్ర అధ్యక్షులు సపవత్ రాములు నాయక్ గారి కృషి తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాషనసభ లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, స్థానిక మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి, క్యాబినెట్ మంత్రులకు, MLA లకు, బంజారా MLA లకు ధన్యవాదములు తెలిపిన AIBSS అల్ ఇండియా బంజారా సేవ సంగ్ జిల్లా అధ్యక్షులు ధరవత్ రామ్మూర్తి నాయక్, దేశం లో ఉన్న 15 కోట్ల పైగా బంజారా భాష మాట్లాడే వాళ్ళ ఉండటంతో దీనిని రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తీర్మానం పెట్టి బంజారా గోర్ బోలి ని అధికార భాషగా అమలు చెయ్యాలి అని తీర్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జర్పలా భీముడు నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్, AIBSS ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర అశోక్ నాయక్, LHPS స్టేట్ ఇంచార్జి బానోత్ రంజిత్ నాయక్, పాలేరు అధ్యక్షులు తేజవత్ పంతులు నాయక్, లకావత్ నగేష్ నాయక్, బానోత్ బాబు నాయక్ లు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్ లో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేడు ఆయన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్ లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటారు. అదే విధంగా రంజాన్ సందర్భంగా తన నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఇవ్వనున్న ఇఫ్తార్ విందులో పాల్గొననున్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని సమాచారం. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయింది.




# విత్తన మాఫియా భారీ కుట్ర..!

## మాఫియా పై కేసులు నమోదు చేయాలని రైతుల డిమాండ్..!










హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

రైతులను మోసగించిన విత్తన మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బేయర్, సిన్ జంట ,వంటి కంపెనీల యజమాన్యం, దళారీలు గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాస్ లను వెంటనే నిర్బంధ చట్టం ( పిడియాక్ట్) కింద కేసు నమోదు చేసి జైలుకు తరలించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

నకిలీ విత్తనాల మాఫియా భరించలేని దుస్థితి

ఈ కుట్రలో నేరుగా ప్రమేయం ఉన్న కంపెనీలు, వారికి మద్దతునిచ్చే వారిని కఠినంగా శిక్షించకపోతే, భవిష్యత్తులో రైతుల జీవనోపాధి మరింత సంక్షోభానికి గురవుతుందని ఆయన హెచ్చరించారు. నకిలీ విత్తనాల కారణంగా వేలాది మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి.

రైతుల మద్దతుతో ఉగ్ర నిరసనలు

సత్యాన్ని బహిరంగంగా వెల్లడించిన పాత్రికేయుడు బజ్జుర్ల శ్రీనివాస్ ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ, రైతులు, ప్రజాసంఘాలు, మీడియా వర్గాలు పెద్దఎత్తున రోడ్డెక్కుతున్నారు. "రైతులను మోసం చేసిన విత్తన మాఫియాకు కనీసం నిర్బంధ చట్టం ( పిడి యాక్ట్) కూడా అమలు చేయకపోతే, ప్రజాస్వామ్యంలో న్యాయం ఎక్కడ?" అనే ప్రశ్న ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి

ఈ అంశాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) న్యాయ విభాగం వెల్లడించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ (సి.బి.ఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈ డి) ద్వారా విచారణ జరిపించాలని, బాధ్యులపై అక్రమాస్తుల కేసులు నమోదు చేసి న్యాయమైన పరిష్కారం చూపించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా పోరాటమే మార్గం!

రైతుల జీవితాలతో ఆటలాడే కంపెనీలు, రాజకీయ మద్దతుతో పెచ్చరిల్లిపోతున్న దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనలే ఒక్కటే మార్గం అని పిట్టా శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సమాజం మౌనంగా ఉంటే రేపటి భవిష్యత్తు మరింత ప్రమాదకరం అవుతుందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# గ్లోరియస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

బొల్లారం మార్చి 29 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న గ్లోరియస్ పాఠశాలలో శుక్రవారం రాత్రి 12వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. సందేశంత్మకంగా నిర్వహించిన పలు కళారోపకాలు ప్రదర్శన అందరి దృష్టిని అకర్శించాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు వి. ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సింహాచలం మరియు ప్రిన్సిపాల్ పవిత్ర కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరెస్పాండంట్ లు కొత్వాల్




హరికృష్ణ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి,ప్రభుకుమార్, కరుణసాగర్ రెడ్డి, శ్రీనివాస్, లోకానాదం,రాంబాబు,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల ప్రతినిధులు మహిపాల్ రెడ్డి, హరిప్రియ, అబకస్ ట్రైనర్ స్నేహ, పాఠశాల ఉపాధ్యాయిలు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు

నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉజ్జెల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మాగనూరు మండలం ఉజ్జల్లి గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రీమియం క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యవస్థలో అన్ని కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా రాజకీయ రాగద్వేషాలు లేకుండా ప్రజలందరూ సత్సంబంధాలతో కొనసాగించాలనే సంకల్పంతో స్వామివారి ఆంజనేయ స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును పెట్టడం జరిగిందని అన్నారు, మరి ముఖ్యంగా గ్రామంలో ఉన్న యువత పెడదారిన పడకుండా ఆటలు పోటీలు అదేవిధంగా అందరినీ కలుపుకొని




తత్వంగా ఉండాలని ఆయన అన్నారు, ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాల ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు ఉగాది,రంజాన్ సంబరాలు



నివాస్ న్యూస్ ప్రతినిది పాల్వంచ: పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో ఉగాది,రంజాన్ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రాణి మిర్యాల మాట్లాడుతూ పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు సంస్కృతీ వికాసానికి తోడ్పడతాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైన సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండుగ. తెలుగు సంవత్సరం ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది. చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ప్రాముఖ్యత ఉంది. మనం క్రోధి నామ సంవత్సరానికి ముగింపు పలికి శ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. వసంత ఋతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటాం. షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడి ఈ పండుగ ప్రత్యేకం. ముస్లింలు చాంద్రమాన క్యాలెండర్ను అనుసరిస్తారు. చాంద్ర మానాన్ని అనుసరించే ఇస్లామియా క్యాలెండర్ తొమ్మిదవ నెల రంజాన్. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైన నెల గా భావిస్తారు. దీనికి కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఆవిర్భవించడమే. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన ల కలయికే రంజాన్ మాసం. ఈ మాసంలో సూర్యోదయం ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా ఉపవాస దీక్షలు సహారితో ప్రారంభమై ఇఫ్తార్ తో ముగు స్తుంది. ఈ పండుగ రోజు షీర్ ఖుర్మా మధురమైన సేమియాను తప్పకుండా ఆత్మీయులకు తినిపిస్తారు



అని వివరించారు. ఈ సందర్భంగా ఏజిఎం జయ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ పండుగలను అందరూ జరుపుకుంటారు కానీ ఉగాది రంజాన్ పండుగలను ఒకేసారి శ్రీ చైతన్య పాఠశాలలో జరుపుకోవడం నాకు ఆనందంగా ఉంది అని ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజు గా భావిస్తున్నానని ఈ రోజు ఎప్పటికీ మరిచిపోలేను అంటూ విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి పి టి ఇంచార్జ్ బండారు శిరీష ప్రైమరీ ఇంచార్జ్ షామ్స్ ఇరామ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం పర్యటించను న్నారు. మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం 45వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య మంత్రి హాజరుకానున్నారు. అదే విధంగా రంజాన్ సందర్భంగా తన నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఇవ్వనున్న ఇఫ్తార్ విందులో పాల్గొన నున్నారు. ఈక్రమంలోనే నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయను న్నారు. అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తా రని సమాచారం. కోడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి, పర్యటన అనేక ప్రజాసేవ కార్యక్ర మాలకు ప్రాధాన్యత ఇవ్వనుంది.



# 10ఎకరాల 18గుంటలకు రక్షణ కల్పిస్తాము:ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

## ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం.. రిపోర్టర్ల ఐక్యత చూస్తుంటే నా జర్నలిస్టు రోజులు గుర్తుకు వస్తున్నాయి

నివాస్ న్యూస్ కొత్తగూడెం

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత



భూమి జర్నలిస్టు లకు ఎలా పంపిణి చేయాలనే అంశం పై కలెక్టర్,యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత,ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు.




# మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 29**

టీడీపీ జెండా ఎగురవేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు నారా లోకేష్ , వంగలపూడి అనిత కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

# ఖమ్మం జిల్లాలో పోస్టల్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చినిగిపోయిన పదో తరగతి జవాబు పత్రాలు




**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ మార్చి 29**

ఖమ్మం జిల్లా కారేపల్లి పరీక్షా కేంద్రం నుండి వరంగల్ జిల్లాకు తరిస్తున్న పదవ తరగతి జవాబు పత్రాల బస్తా చినిగిపోవడంతో నలిగిపోయాయిన జవాబు పత్రాలు జవాబు పత్రాలకు డ్యామేజ్ అయితే మూల్యాంకనంలో విద్యార్థులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# గుడెబల్లూర్ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం గుడేబల్లూర్ గ్రామంలో పౌర సరఫరాల సంస్థ వరిదాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే.వాకిటి శ్రీహరి అనంతరం క్రిష్ణ నది పరివాహక ప్రాంతంలో వరి సాగు అధికంగా ఉంటుంది కావున కృష్ణా మండలానికి నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే కి విన్నవించారు అందుకు ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడగా అందుకు అధికారులు క్రిష్ణ మండలానికి నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు అడగగానే మా రైతుల సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరించినందుకు ఎమ్మెల్యే కి



రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోకల్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ దూరం?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29**

హైదరాబాద్ లోకల్ అథారిటీన్ ప్రజా ప్రతి నిధుల కోట ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ షెడ్యూలు విడుదల చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే, ఈ నేపథ్యంలో లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రె స్ దూరంగా ఉ ఒడేందుకు నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సరైన బలం లేని కారణంగా పోటీ కి దూరంగా ఉండబోతు న్నట్లు సమాచారం. అయితే, సూత్రపాత్ర యంగా మజ్లిస్ పార్టీకి హస్తం పార్టీ మద్దతు ఇస్తున్నట్లు సమాచారం కాగా, మరోవైపు, గ్రేటర్ హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలా? వద్దా?అనే దానిపై భారతీయ జనతా పార్టీ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉన్న ఓట్లు 25 లోపే.. ఎం ఐఎం పార్టీకి ఉన్న దాంట్లో సగం ఓట్లు కూడా కమలం పార్టీకి లేవు.. దీంతో కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి వచ్చాక నిర్ణయం తీసుకోనుంది. బీజేపీకి ఉన్నా సంఖ్య బలం దృష్ట్యా పోటీకి దూరంగా ఉండే



అవకాశం ఉంది. అయితే, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రకారం మొత్తం ఓట్లు 110 ఉండగా.తుది జాబితాలోమారే అవకాశం ఉంది. కార్పొరేటర్లు 81ఉండగా ఎక్స్అఫిషియో సభ్యులు 29 ఉన్నాయి.

# ఏప్రిల్ 3 న సీఎం రేవంత్ రెడ్డి,మంత్రివర్గ విస్తరణ?

## రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో విజయశాంతి చోటు?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు దీరి దాదాపు యేడాదిన్నర కావస్తోంది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డితో పాటు మరో 11 మంది మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. మంత్రి వర్గ విస్తరణ ఇప్పటివరకూ జరగలేదు. తాజాగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం ఉంది. ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీకి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. రేవంత్ వద్దే కీలక శాఖలు హోం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, విద్య, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలను రేవంత్ రెడ్డి తన దగ్గరే పెట్టుకున్నారు. అయితే మరో ఆరుగురిని మంత్రులుగా నియమించే అవకాశం ఉండగా ఇప్పటి వరకు కాంగ్రెస్ ఆ దిశగా అడుగులు వేయలేదు. ఇప్పుడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ జరగనుంది. ఉగాది తర్వాత ఒకటి రెండ్రోజుల్లోనే కొత్త మంత్రు ల ప్రమాణస్వీకారం ఉం టుందని చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్‌తో పాటు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాకిట శ్రీహరి ముదిరాజ్‌కు బెర్తులు కన్ఫామ్ అయ్యాయని అంటున్నారు. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. రెడ్డి కోటాలో.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి




రాజగోపాల్ రెడ్డి రేసులో ఉండగా.. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూడా పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీలు మీర్ అమీర్ అలీఖాన్, విజయశాంతి పేర్లు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కూడా అవకాశం దక్కుతుందని సమాచారం.

# మయన్మార్, థాయిలాండ్ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29**

అన్ని విధాలా సాయం చేస్తామన్న మోదీ మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం వల్ల సంభవించిన భయంకరమైన విధ్వంసంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మయన్మార్, థాయిలాండ్‌లలో భూకంపం తర్వాత పరిస్థితి గురించి తాను ఆందోళన చెందుతున్నానని ఆయన అన్నారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానన్నారు. భారతదేశం అన్ని విధాలుగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో, భారత్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో




సంప్రదింపులు కొనసాగించడం గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖతో చర్చ జరిగింది.

# మోస్ట్ పవర్ ఫుల్ లీడర్ జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29**

తన పరిపాలనా దీక్ష నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యా పార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భ వించారు. ఈ జాబితాతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైె వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు. కేంద్ర మంత్రులు ఎస్. జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, అశ్విన్ వైష్ణవ్,



బీజేపీయే తర రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఎం.కె. స్టాలిన్, మమతా బెనర్జీ, సిద్ధరామయ్య వంటి నేతలు తొలి 25 మందిలో ఉన్నారు.

# సర్టిఫికెట్ల జారీలో జాప్యం.గడువు పొడిగించలి సిపిఐ

**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుల్లో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పండగ సెలవుల కారణంగా గడువును పొడిగించాలని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ కోరారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధికి యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టడం హర్షినియమన్నారు. అయితే దరఖాస్తుకు చివరి గడువు ఏప్రిల్ 5వ తేదీ పెట్టారన్నారు. యువ వికాస పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థులు, రేషన్ కార్డ్ లేదా ఆదాయం సర్టిఫికెట్ జత చేయాలని ప్రభుత్వం నిబంధన పెట్టిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వని కారణంగా చాలామంది అభ్యర్థులకు రేషన్ కార్డులు లేవన్నారు. ఆదాయం సర్టిఫికెట్ ఎమ్మార్వో ఆఫీస్ నుంచి తీసుకోవాలని, సాంకేతిక కారణం వల్ల వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లలో ప్రభుత్వ సైట్ పనిచేయక సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వటం లేదన్నారు. వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో గత మూడు రోజులుగా సైట్ పనిచేయక వెయ్యి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. తాసిల్దార్ ను సంప్రదిస్తే రాష్ట్రవ్యాప్తంగా సైట్ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోందన్నారు. అంతేగాక మార్చి 30న ఉగాది పండుగ, మార్చి 31న రంజాన్ పండుగ ఆఫీసులకు సెలవులు అన్నారు. ఈ కారణం వల్ల ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు గడువులోగా తీసుకునే పరిస్థితి కనిపించక




నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అందువల్ల దరఖాస్తు గడువును ఏప్రిల్ 15 వరకు పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఆసక్తి ఉన్న అందరికీ అవకాశం కల్పించాలన్నారు. అంతేగాక యువ వికాస పథకంలో కొన్ని వ్యాపారాలను చేర్చ లేదన్నారు. కుండల తయారీ, తట్టలు పొరకల తయారీ తదితర వ్యాపారాలు వికాస పథకం స్కీం లో పెట్టలేదని, పెట్టాలన్నారు. గతంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన కొందరికి రుణాలు రాలేదన్నారు. కానీ వారి పేర్లు ఆన్లైన్లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకునేందుకు వెళితే ఆన్లైన్ యాక్సెప్ట్ చేయడం లేదని, సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, పృథ్వీ నాదం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, ప్రసాద్, సిపిఐ సీనియర్ సీనియర్ నేత చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్త అమావాస్య నూకాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం

గాజువాక,నివాస్ న్యూస్,మార్చి 29 జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి కాలనీ లో గల కణితి గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొత్త అమావాస్య నూకాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి కణితి గ్రామ దేవతల కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తారు కానీ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్త అమావాస్య నూకాలమ్మ పండుగను రాష్ట్ర పండుగ ప్రకటించడంతో గ్రామంలో ఉన్న నూకాలమ్మ అమ్మవారికి కుంకుమ పూజలు మరియు సాయంత్రం పండగ ఘటాలతో కలశాలతో ఊరేగింపు జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కణితి గ్రామ దేవత కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, అధ్యక్షులు సూరిశెట్టి పెంటారావు, కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ఉపాధ్యక్షులు ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు,



అతికిన శెట్టి రవి,మల్ల రాము, పులి శీను, కెల్ల అప్పలరాజు దొడ్డి సత్యనారాయణ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బీజాపూర్ దంతేవాడ జిల్లాలో మరో భారీ ఎన్ కౌంటర్?

**చత్తీస్ ఘడ్ నివాస్ న్యూస్**

మార్చి 29 చత్తీస్ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్, దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అడవిలో శనివారం ఉదయం 7 గంటల నుండి ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి.. సూక్మ జిల్లా గోగుండ కొండపై ఊపంపల్లి ప్రాంతం లో ఈరోజు ఉదయం నుండి మావోయిస్టులకు భద్రత బలగాలకు ఎదురు కాల్పులు జరుగుతున్నాయి ఈ ఎదురు కాల్పుల్లో 15 మంది మావోయిస్టులు మరణించినట్లు తెలిసింది, మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఈ ఆపరేషన్లో డిఆర్జి సిఆర్పిఎఫ్ జవానులు పాల్గొన్నారు. సంఘటన స్థలం నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది ఈ ఎదురు కాల్పులు ఇంకా కొనసాగు తున్నట్లు పోలీస్ నిఘా వర్గాల సమాచారం.



కొండపై గంగలూరు పోలీస్ స్టేషన్ ఏరియా (బీజాపూర్) పరిధిలో భద్రతా సిబ్బంది సంయుక్త బృందం నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ కొనసా గుతోంది దీనికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సిఉంది.

# బంజారా భాషా గోర్ బోలి నీ రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని బిల్ కు ఆమోదం. హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్






నివాస్ న్యూస్ పాల్వంచ

బంజారా జాతి బాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చడానికి తెలంగాణ అసెంబ్లీ లో బిల్ ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు బంజారా జాతి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అదేవిధంగా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ 1976 కు ముందు బంజారా జాతి డెనోటిఫెయిడ్ జాతిగా ఉందని ఆనాడు కేంద్ర,రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా జాతి స్థితిగతులపై అధ్యయనం చేయడానికి కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీ సిఫార్సు మేరకు ఆనాడు ప్రధానమంత్రి గా ఉన్న ఇందిరా గాంధీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న జలగం వెంగళ రావు నాయకత్వంలో 1976 లో బంజారా జాతిని ఎస్టీ జాబితాలో చేర్చడంతో ఇవాళ బంజారా జాతి విద్య, ఉపాధి, రాజకీయాలలో రిజర్వేషన్ పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఈనాడు తెలంగాణాలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా భాషా గోర్ బోలి నీ రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని బిల్ ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరిగిందని కాంగ్రెస్ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు బంజారా జాతి పక్షనా ఉంటదని మరోసారి నిరూపించినందుకు బంజారా జాతి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ యొక్క బిల్ ఆమోదం కొరకు మాజీ ఎమ్మెల్సి రాములు నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,ఎమ్మెల్యే బాలు నాయక్, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్ తెలంగాణ బంజారా జాతి తరపున ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బంజారాల పక్షపాతి అని బంజారా జాతి ఎప్పటికి కాంగ్రెస్ పార్టీకి ఎన్నటికీ రుణపడి ఉంటదని పార్టీ సంక్షేమం కోసం బంజారా జాతి ఎప్పటికి అండగా ఉంటదని తెలిపారు. ఈకార్యక్రమంలో భట్టు మురళి,రాము నాయక్,ఉపేందర్ నాయక్,రమేష్ నాయక్,బాలాజీ నాయక్,శంకర్,కిషన్,యోగి, నందిని,అనిల్,దేవా,బాలు నాయక్, సుమన్ నాయక్ మంజూర్,రవి గౌడ్, సోమయ్య,పెంకి శ్రీను, సాంబయ్య, నాగేశ్వరావు,విజయ్,గంధం నరసింహ రావు,బాషా,రాములు నాయక్,కుశ నాయక్,తాజుద్దీన్ పాల్గొన్నారు

# నాగర్ కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఐపీఎస్ అధికారితో సహా మరో వ్యక్తి మృతి



నాగర్ కర్నూల్ నివాస్ న్యూస్ మార్చి29

నాగర్ కర్నూల్ జిల్లాలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఐపీఎస్ అధికారి దుర్మరణం చెందారు. అమ్రాబాద్ మండలం శ్రీశైలం హైవేలో పగవర పల్లి?దోమల పెంట మధ్యలో ఎదురుగా వస్తున్న బస్సును కారు ఢీకొట్టింది. అయితే ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, అందులో సుధాకర్ పటేల్ అనే ఐపీఎస్ అధికారి ఉన్నట్లు గుర్తించారు. వీరం తా కారులో మహారాష్ట్ర నుంచి బయల్దేరి శ్రీశైలం వెళుతున్నట్లుగా సమా చారం. ఈ ప్రమాదంలో గాయపడిన మరొకరి పరిస్థితి విషమంగా ఉ న్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదం పై ఈగలపెంట ఎస్సై వీరమల్లు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కొందరు శ్రీశైలం మల్లన్న దర్శనానికి ఇన్నోవా కారులో వెళ్తున్న క్రమంలో సరిగ్గా దోమల పెంట గ్రామ సమీపంలోకి రాగానే శ్రీశైలం వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న పీకేట్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, ఇన్నోవా కారు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇన్నోవా కారు లో ఉన్న ఇద్దరికీ బలమైన గాయాలు అయ్యాయి వెంటనే క్షతగాత్రులను ఒక ప్రైవేటు అంబులెన్స్ తో పాటు ఈగల పెంట ఎస్సై పోలీసు వాహనంలో అచ్చం పేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో ఒకరు డాక్టర్ సుధాకర్ పటేల్ ఐపీఎస్ మహారాష్ట్ర, రాజేంద్రనగర్ పోలీస్ అకాడమీలో విధులు నిర్వహిస్తున్నారని, తెలిసింది,ఈయనకు తల పై బలమైన గాయాలు అయినట్లు సమాచారం. మరొక వ్యక్తి భగవత్ కృష్ణారావు రెండు కాళ్లకు బలమైన గాయాలు అయ్యాయని సమాచారం. అచ్చంపేట ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ప్రధాన రహదారి వెల్దండ సమీపంలో ఉన్న ఎన్నం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం ఢిల్లీలో భేటీ అయ్యారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

కర్ణాటకలోని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు పార్టీ జిల్లా అధ్యక్షులతో కలసి డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న షర్మిల ఆయనను కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై డీకేకు వివరించిన ఆమె... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. శివకుమార్‌తో సమావేశంపై ఆమె ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# వైసీపీ ప్రభుత్వ వేధింపులకు ప్రాణాలు కోల్పోయిన నర్సీపట్నం



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆస్పత్రి మత్తు వైద్యుడు డాక్టర్ సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హెూం మంత్రి అనిత హామీ ఇచ్చారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌పై కేసులు పెట్టారు. నడిరోడ్డుపై లాఠీలతో కొట్టి, మానసిక వైద్యశాలలో చేర్చి తీవ్రంగా వేధించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఆయన చనిపోయారు. ఆ కేసుల విచారణ ఇంకా పూర్తికాలేదు. ప్రస్తుతం డాక్టర్ సుధాకర్ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆయన తల్లి కావేరీబాయి ఇటీవల మంత్రి అనితకు ఫోన్ చేసి 'ఓసారి కలుస్తాం. న్యాయం చేయాలి' అని కోరారు. తానే స్వయంగా ఇంటికి వచ్చి కలుస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు శుక్రవారం విశాఖపట్నం సీతమ్మధారలో ఉంటున్న కావేరీబాయి ఇంటికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్ మరణం తరువాత జరిగిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. తమ కేసును సీబీఐతో విచారణ చేయించాలని హైకోర్టు ఆదేశించిందని, అయితే అది ఇంకా పూర్తికాలేదని కావేరీబాయి తెలిపారు. అన్ని విషయాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు రావాలి ఉగాది సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 29



తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ పర్వదినం వేళ రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్.. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పుల రావాలని కోరుకున్నారు. సాగునీరుతో సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను ప్రార్థించారు. అలాగే రైతన్నలు తమ వ్యవసాయ పనులను ఉగాది నుండి కొత్తగా ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని కేసీఆర్ అన్నారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని తెలిపారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో, ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని అన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కేసీఆర్ కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. అప్పుడే విశ్వావసు నామ నూతన సంవత్సరానికి సంపూర్ణత లభిస్తుందని అన్నారు. ఇక ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా లభించి, సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతి మాతను ప్రార్థిస్తున్నానని మాజీ సీఎం అన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టును వేగవంతం చేయండి మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 29

ఏపీలోని భోగాపురం విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడిని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. గురువారం ఆయన పార్లమెంటులోని మంత్రి కార్యాలయంలో కలిశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో అత్యధికంగా సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల మంత్రి జితిన్ రామ్ మాంజీని కోరారు. అంతకుముందు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి, స్త్రీనిధి బ్యాంక్ ద్వారా అందించే రుణాలపై వడ్డీ రాయితీని కల్పించాలని కోరారు. తన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు మంత్రి శ్రీనివాస్ తెలిపారు.

# అశ్వారావుపేట లో తెదేపా వ్యవస్థాపక దినోత్సవం

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజక వర్గం భాద్యులు కట్రం స్వామి దొర నేతృత్వం శనివారం ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని మూడు రోడ్ల ప్రధాన కూడలిలో గల పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు భారీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి,నివాళులు అర్పించిననంతరం పార్టీ అశ్వారావుపేట మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యకర్తలు బాణసంచా కాల్చి,స్వీట్లు పంచారు. అయితే ఈ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జెండా కర్రా సైతం బడుగు,బలహీన వర్గాలు,దళిత,గిరిజనులను తాకనీయని ఎన్టీఆర్ సామాజిక వర్గం ఒకరిద్దరు మినహా మిగతా వారెవ్వరు కార్యక్రమంలో కనిపించకపోవడం విశేషం. ఎవరినైతే నాడు దూరం పాటించారో వారే నేడు ఈ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించడం గమనించతగ్గా విషయం. ఈ కార్యక్రమంలో అంకోలు వెంకటేశ్వరరావు, ఉప్పల బ్రహ్మేంద్ర రావు, ప్రసాదు,నార్లపాటి బన్ను, అపోలో రామకృష్ణ,రమాదేవి, బుచ్చి రాజు,ఉదయ్ కుమార్,సురేష్,సాయి, వెంకటేశ్వరరావు,మల్లేష్ లు పాల్గొన్నారు.

# జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసి కాలనీ గ్రామదేవత

గాజువాక,నివాస్ న్యూస్, మార్చి 29



శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య మహెూత్సవాలు సందర్భంగా ఈరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, ఊరేగింపు కొత్త అమావాస్య అనగానే దీని ప్రత్యేకతపై అందరూ దృష్టి పెడతారు. ఈరోజున ఏం చేయాలనే విషయాన్ని గురించి , ఏం చేస్తే బాగుంటుందనే విషయాన్ని గురించి సందేహాలను వ్యక్తం చేస్తుంటారు. సరైన సమాధానం లభించక సతమతమై పోతుంటారు. అయితే శాస్త్రాన్ని అనుసరించి నడచుకునే వాళ్లకి దీని గురించి ఎంతో కొంత తెలిసి ఉంటుంది. ఫాల్గుణ బహుళ అమావాస్యని కొత్త అమావాస్యగా భావిస్తూ ఉంటారు. ఇది చాంద్రమాన సంవత్సరంలో వచ్చే చివరి అమావాస్య. దీని తరువాత నూతన తెలుగు సంవత్సరాది ఆరంభమవుతుంది. ఇక ఈ కొత్త అమావాస్య రోజున ఏ దైవాన్ని పూజించాలి ? ఎలాంటి కార్యక్రమాలని నిర్వహించాలనే విషయంలో తర్జనభర్జనలు పడుతుంటారు. ఈ రోజున ఒక పూట ఉపవాసం చేస్తూ పరమశివుడిని మరియు నూకాంబిక అమ్మవారిని ఆరాధించాలని శాస్త్రం చెబుతోంది. సాధారణంగా ప్రతి నెలలోను అమావాస్య రోజున పితృ దేవతలకు పిండప్రదానం చేయడం , తర్పణాలు వదలడం వంటివి చేస్తుంటారు. అలాంటిది విశిష్టమైనటువంటి ఈ అమావాస్య రోజున ఈ విధమైన కార్యక్రమాలు చేయడం వలన పితృదేవతలకు ఎంతో సంతృప్తిని కలిగించినట్టు అవుతుందని శాస్త్రం స్పష్టం చేస్తోంది. ఇక ఈ కార్యక్రమాలు ఆయా పుణ్యతీర్థాలలో నిర్వహించడం వలన ఉత్తమగతులు లభిస్తాయని చెప్పబడుతోంది. పెద్దలు పేర్లు చెప్పుకొని స్వయంపాకం దానం చేస్తే చాలా మంచిది శుభం జరుగుతుంది.

# రేపు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రేపు ప్రారంభించనున్నారు. రేపు సాయంత్రం 5 గంట లకు బేగంపేట విమానాశ్ర యం నుంచిసీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు హెలికాప్టర్ లో బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు హుజూర్ నగర్‌లోని రామస్వామి గట్టు వద్ద హెలీప్యాడ్‌లో దిగుతారు. అనంతరం ఆ ప్రాంతంలో నిర్మాణంలో ఉ న్న 2,160 మోడల్ కాలనీ ఇళ్లను సీఎం పరిశీలిస్తారు. అక్కడినుంచి రోడ్డు మార్గం లో పట్టణంలోని ఫణిగిరి గట్టుకు వెళ్లే దారిలోని రాజీవ్ ప్రాంగణానికి 6.15 గంటలకు చేరుకుంటారు. ఉగాది పర్వదినం సందర్భంగా బహిరంగ సభలోనే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. 6.15 గంటల నుంచి 7.30 గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 7.30 గంటలకు హుజూర్‌నగర్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 9.45 గంటలకు హైదరాబాద్‌కు వెళతారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.




# ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి:టియస్‌యుటిఎఫ్

నివాస్ న్యూస్ పాల్వంచ (హేమ బాలు రిపోర్ట్స్)




రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయుటకోసం బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు.శనివారం పాల్వంచలో టిఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15% కేటాయించాలని క్రమంగా దేనిని 20%కు పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక కేంద్రీకరణ జరగాలని, పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బకాయి పడిన ఐదు వాయిదాల డిఎ ను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని, ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఎంప్లాయీస్ జెఎసి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ పాషా, మండల అధ్యక్షుడు ఎ విజయభాస్కర్, సీనియర్ నాయకులు బి జానకి రాములు,ఎ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల మాఫియా ఆగడాలు ఆగేది ఎన్నడు..! రైతులను మోసం చేస్తే ఎవరైనా శిక్షార్హులే.!





నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ మార్చ్ 29

ములుగు జిల్లాలో నకిలీ విత్తనాల సరఫరా కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంటలను నమ్మి సాగు చేసిన రైతులు, పంటలు విఫలమై ఆర్థికంగా నష్టపోయారు. ఈ పరిస్థితుల్లో, పలు బహుళజాతి కంపెనీలు మరియు దళారులపై చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని, రైతులకు ఎకరాకు రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రజలు కేంద్ర మంత్రి మరియు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి వినతిపత్రాలు పంపారు.

అన్నం పెట్టే రైతు..!

దేశానికి గుర్తింపు..!

రైతుల ఆత్మహత్యల వంటి విషాద ఘటనలు చోటుచేసుకోవడంతో, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు డా. ఇస్లావత్ కళ్యాణ్ నాయక్‌ను ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పర్యటించి, రైతులను పరామర్శించి ఆదుకోవాలని ఆదేశించారు. ఈ నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ అవసరం..!

స్థానిక మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఆదివాసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భారత రాజ్యాంగం కల్పించిన 1/70 చట్టాన్ని అమలు చేయాలని, చట్టాలను నిర్వీర్యం చేస్తే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో జాతీయ ఎస్టీ కమిషన్ అలసత్వం చేయదని హెచ్చరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. ఇస్లావత్ కళ్యాణ్ నాయక్, మొక్కజొన్న విత్తనాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న చిరుతపల్లి గ్రామ రైతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ, గత 53 రోజులుగా రైతులు ధర్నాలు, రాస్తారోకాలు చేస్తూ ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. 400 పైగా రైతులు సుమారు 2000 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేసి, నకిలీ విత్తనాల కారణంగా నష్టపోయారని తెలిపారు. సిజంట, హైటెక్, బేయర్ వంటి కంపెనీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి, పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకునేవరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

రైతులకు జరిగిన అన్యాయంపై స్థానిక మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ మరియుఐటిడిఏ పిఓ తగిన చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, నకిలీ విత్తనాల సరఫరా చేసిన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల నష్టాలను పూడ్చేందుకు ప్రభుత్వం మరియు సంబంధిత కంపెనీలు నష్టపరిహారం చెల్లించాలని, మృతి చెందిన రైతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు.

ఈ విషయంలో ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని, నకిలీ విత్తనాల మాఫియాను అరికట్టాలి. రైతుల కష్టాలను తీర్చేందుకు, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు, సమాజం సమిష్టిగా కృషి చేయాలి.

# గ్రామీణ అభివృద్ధికి కార్పొరేట్ సిఎస్ఆర్ నిధులు..! - మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ మార్చి 29

ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామంలో, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ట్ కార్పొరేట్ సంస్థల సహకారంతో, ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లు, సౌర విద్యుత్ లైట్లు, ఆర్‌ఓ నీటి ప్లాంట్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.

సీతక్క మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థలు మారుమూల గిరిజన గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం శ్లాఘనీయమని, ఈ ప్రయత్నాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతాయని అన్నారు. కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ నిధులు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయని, ఈ సహకారం ద్వారా గ్రామాలు పట్టణాలుగా మారే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్ పట్నాల, ఓపెన్ టెక్స్ట్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంగీత యనమంద్ర, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మయన్మార్ లో 1000 కి చేరిన మరణాల సంఖ్య

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 29

భారీ భూకంపం కారణంగా మయన్మార్, థాయిలాండ్ లు అతలాకుతలం అయ్యా యి. పలు ప్రాంతాల్లో భవనాలు నేలకూలాయి. ఎటుచూసినా కూలిపోయిన భవన శిథిలాలే కనిపిస్తున్నాయి. భారీ భూకంపం కారణంగా రెండు దేశాల్లో ఇప్పటికే మృతుల సంఖ్య 1000 దాటగా. 2370 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క మయన్మార్ లోనే 694 మంది మరణిం చినట్లు ఆ దేశ మిలిటరీ అధికారులు వెల్లడించారు. రెండు దేశాల్లో ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించడం గమనార్హం.

మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతు న్నాయి

భూకంపం కారణంగా ఇప్పటికే అతలాకుతల మైన మయన్మార్ లో మరోసారి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. శనివారం తెల్లవారు జామున 4.2 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మరోవైపు బ్యాంకాక్ లో భూకంపం కారణంగా 10మంది మరణించగా.. ఓ భారీ భవనం కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు.మయన్మార్ లో ప్రకృతి వైపరిత్యాన్ని ఎదుర్కోవడానికి ఐక్య రాజ్యసమితి మద్దతును సేకరిస్తోంది. మయన్మార్, థాయిలాండ్ లలో భూకంప సహాయం, సహాయానికి సింగపూర్ రెడ్ క్రాస్ 150000 డాలర్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చిం ది. ఈ నిధిని ఆహారం, నీరు, దుప్పట్లు, టార్పాలి న్, పరిశుభ్రత వస్తు సామాగ్రి, పలు ముఖ్యమైన వస్తువులను ప్రజలకు అందించేందుకు ఉపయో గించనునంట్లు తెలిపింది. ఇప్పటికే భారత్ 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్ కు 15టన్నుల సహాయక సామాగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు, ఆహార ప్యాకెట్లను అందించింది. సహాయ, రక్షణ కార్యకలాపాల కోసం రష్యా 120 మంది సభ్యుల బృందాన్ని పంపించింది. అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ముందుకొచ్చాయి.



# పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి

మిర్యాలగూడ :నివాస్ న్యూస్ ప్రతినిధి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి దృష్టిపెట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్ఎస్పీ, డిండి ఎత్తిపోతల పథకం, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక నిలిచిపోయాయని అన్నారు. వెంటనే దీనిపై సమీక్ష నిర్వహించి నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లిఫ్టులను ప్రాజెక్టు అంతర్భాగంలోకి తీసుకొని ప్రభుత్వం నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను గ్యారెంటీగా అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.ప్రస్తుతం యాసంగి సీజన్ ధాన్యం మార్కెట్లోకి వస్తుందని, మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారుల, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం కారణంగా రైతుల పండించి పంటకు మద్దతు ధర అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్, ఆస్తి పన్ను చెల్లింపు గడువు మరో నెలరోజులపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. గడువు చివరి రోజుల్లో ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వడం వల్ల ఎక్కువ మంది వినియోదారులు పన్నులు చెల్లించలేక పోయారని, అదేవిధంగా ఎల్ఆర్ఎస్ విషయంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని వాటిని తొలగించి ఫీజు రాయితీ 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అడవిదేవులపల్లిలో సత్రశాల బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే వ్యవసాయం, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతో పాటు రెండు రాష్ట్రాలకు ప్రయోజకరంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ముఖ్యమంత్రి దృష్టి సారించి సమీక్ష పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవి నాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, భవాండ్ల పాండు, లక్ష్మీనారాయణ వెంకటరెడ్డి ఉన్నారు.

# అంజలి ఘటనను తప్పుదారి పట్టించే యత్నం ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది

- -దీపక్ తెలుగుదేశం వ్యక్తి కావడమే ఇందుకు కారణం
- -కూటమి ప్రభుత్వంలో పెరిగిపోయిన విచ్చలవిడితనం
- -ఇసుక, మద్యం దందాలు ... మరోపక్క భూ కబ్జాలు
- -అంజలికి న్యాయం జరిగేదాకా పోరాటం : మాజీ ఎంపీ భరత్





రాజమహేంద్రవరం, .నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 29: ఫార్మా కాలేజీ స్టూడెంట్ అంజలి ఆత్మహత్యా యత్నం ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని పార్లమెంట్ మాజీ సభ్యులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై వేధింపులు మానభంగాలు జరుగుతున్నాయని, అయినా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడితనం పెరిగిపోయిందన్నారు. స్థానిక మోరంపూడి రోడ్డులోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో మాజీ ఎంపీ భరత్ రామ్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గడచిన నాలుగైదు రోజులుగా రాజమండ్రి అట్టుడికి పోతుందన్నారు. రాజమండ్రి లో వరుసగా దారుణమైన ఘటనలు విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఏం చేస్తుందని భరత్ ప్రశ్నించారు ఒక పక్క పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసులో మంత్రి లోకేష్ బాధ్యత రహితంగా ట్వీట్ చేయటం దారుణమని భరత్ పేర్కొన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ బయటకు రాకుండానే యాక్సిడెంట్ అని ఎలా నిర్ధారించారని, ఇది బాధ్యతా రాహిత్యం కాదా అని భరత్ ప్రశ్నించారు. ఇది హత్య అని క్రైస్తవ సంఘాలు ఘోషిస్తున్నాయన్నారు.

ఇక ఫార్మసిస్ట్ అంజలి తన ఆత్మహత్య యత్నానికి పాల్పడే ముందు పూర్తి వివరాలు సూసైడ్ నోట్లో వెల్లడించిందని, నిందితుడుగా పేర్కొనే కిమ్స్ ఎంజిఎం దీపక్ ట్రాక్ రికార్డు కూడా చాలా చెడుగానే ఉందని భరత్ అన్నారు. ఈనెల 23న రాత్రి 11 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అయితే ఎఫ్ఐఆర్ డేట్ ను ఎందుకు మార్చారని ఆయన ప్రశ్నించారు. అందుకే . ఇది అనేక అనుమానాలు తావిస్తోందన్నారు. పైగా హాస్పిటల్ మేనేజ్మెంట్ను ఎందుకు ఎఫ్ ఐ ఆర్ లో చేర్చలేదని భరత్ ప్రశ్నించారు. అమ్మాయి ఏ ఇంజక్షన్ తీసుకుందో ఆ విషయాన్ని తల్లిదండ్రులకు మూడో రోజున తెలిపారని ఆయన వాపోయారు. అమ్మాయిని దీపక్ కొట్టిన ఫోటోలు కూడా కూడా ఉన్నాయని , న్యాయం జరక్కపోతే త్వరలో అవి కూడా బయట పెడతామని అన్నారు. తన అవయవాలు దానం చేయాలని, తాను మళ్ళీ పుట్టాలనుకోవడం లేదని సూసైడ్ నోట్ లో బాధితురాలు రాసిందంటే, అంజలి ఎంతగా మానసికంగా నలిగిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. సూసైడ్ నోట్ ని దీపక్ తారుమారు చేసే ప్రయత్నం చేశాడని ఆయన ఆరోపించారు. సూసైడ్ నోట్ దొరికిన తర్వాతే దీపక్ పరారయ్యాడని భరత్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సిసి ఫుటేజ్ పూర్తిగా బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేసారు. దీపక్ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి అని, అతని మామ రాజమండ్రిలో క్రియాశీలక నాయకుడని, అధికార పార్టీకి చెందినవారు కనుక ఈ అంశాన్ని తారుమారు చేసే ప్రయత్నం జరుగుతోందని భరత్ అనుమానం వ్యక్తంచేసారు. దీపక్ ని అరెస్టు చేసి , ఇంటరెగేషన్ లో ఏమి చేసారో అంజలి తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే కూడా అనేక అబద్ధాలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాజకీయాలకు తావులేదని, అంజలి కి జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తేవాలని, తద్వారా ఆమె కుటుంబానికి న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని భరత్ స్పష్టం చేసారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, న్యాయం జరిగే వరకు పోరాడతామని ఆయన స్పష్టం చేసారు. బాధితురాలు తండ్రి మాట్లాడుతూ పాపను వికాస్ ఫార్మసీ కాలేజీలో చదివిస్తున్నామని, ఏం జరిగిందో తెలియదు ఈనెల 23న పాప పడిపోయిందని ఫోన్ చేశారని, రెండు రోజుల తర్వాత గాని పూర్తి విషయాలు తెలియలేదని ఆవేదన చెందారు. మా పాపకు వచ్చిన పరిస్థితి ఎవరికీ రాకూడదన్నారు.

విచ్చల విడిగా మద్యం,

ఇసుక దోపిడీ, భూ కబ్జాలు

రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఘోరాలు, అకృత్యాలు జరుగుతు న్నాయని భరత్ ఆరోపించారు. వీటన్నింటికీ కారణం రాజమండ్రిలో విచ్చలవిడిగా వైన్ షాపులు పర్మిట్ రూములు పెట్టి తాగించడమేనని అన్నారు. వైన్ షాపులు పక్కనే పర్మిట్ రూములు పెట్టి అమ్మకాలు చేస్తున్నారని భరత్ క్లిప్పింగ్స్ చూపిస్తూ విమర్శించారు. అసలు ఇలా పర్మిట్ రూములు పెట్టుకోవటానికి ఎవరు వీరికి అధికారం ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. రాజమహేంద్రవరానికి ఇలాంటి ఎమ్మెల్యేను ఎన్నుకున్నామా అని ప్రజలు విస్తుపోతున్నారని భరత్ పేర్కొన్నారు. ఇక గోదావరి నదిని ఇష్టారీతిన తవ్వి ఇసుక తోడేస్తున్నారని, గోదావరి నదికి గర్భశోకం కలిగిస్తున్నారని భరత్ ధ్వజమెత్తారు. దీనిపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అలాగే రాజమండ్రిలో భూమాఫియా కబ్జాలు చేస్తోందని, ఇటీవల కబ్జాలు పెరిగిపోతున్నాయని, తాజాగా హోండా షోరూం సమీపంలో ఉన్న 1300 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ఫెన్సింగ్ వేశారని ఆయన ఆరోపించారు. పేకాట క్లబ్బులు నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు.

జిల్లా కలెక్టర్ కి వినతి

మద్యం, ఇసుక, భూ కబ్జాలు, అంజలి ఘటన తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మాజీ ఎంపీ భరత్ రామ్ కోరారు. ఈమేరకు వినతి పత్రం సమర్పించారు.

# డాక్టర్ కప్పగంతు మధుసూదన్ కు కుర్రాకోటి సూర్యమ్మ స్మారక సాహితీ పురస్కారం





నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ మండపంలో శ్రీ విశ్వావసు ఉగాది నామ కవితా మహోత్సవ వేడుకలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తొలుత జరిగిన పంచాంగ శ్రవణంలో రాశి ఫలాలు, దేశ భవిష్యత్తును గూర్చి ఆగమ వేద పండితులు పరాంకుశం కేశవాచార్యులు సంపూర్ణంగా విశ్లేషించారు. అనంతరం చందు డాన్స్ అకాడమీ కి చెందిన చిన్నారుల బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి జరిగిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ సభకు సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు అధ్యక్షత వహించి ఉగాది ప్రాశస్త్యాన్ని, సంస్థ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు డాక్టర్ కప్పగంతు మధుసూదన్ కు ఒంగోలు మేయర్ గంగాడ సుజాత చేతులమీదుగా శ్రీమతి కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహితీ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ తల్లిదండ్రుల సేవలు వెలకట్టలేనివని, వారు గతించినా, వారి పేరు జన హృదయాలలో శాశ్వతంగా నిలవాలంటే, వారి పేరుతో సమాజానికి, కళలకు, వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారిని ప్రోత్సహిస్తూ ఇలా గౌరవించాలని, అందుకు కుర్రా ప్రసాద్ బాబుని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె అన్నారు. పురస్కార గ్రహీత డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ తెలుగువారి తొలి పండుగ ఉగాది సందర్భంగా నా సాహిత్య సేవలను గుర్తించి నన్ను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించడం ఎంతో ఆనందంగా ఉ ఒదన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభావంతులైన ఉగాది విశిష్ట ప్రతిభా పురస్కారాలను యు వి రత్నం, లంకా ప్రసన్న కుమార్ శర్మ, మెడబలిమి సాంబశివరావు దన్నారపు మస్తాన్ రావు, సుంకర కళ్యాణి, స్వర్ణ హర్షితలకు ప్రదానం చేశారు సాహితీవేత్త గాదంశెట్టి శ్రీనివాసులు వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ సభా కార్యక్రమంలో కళాపోషకులు వీరవల్లి రుద్రయ్య, నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ నవ్యాంధ్ర రాష్ట్ర రచయితల గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, శ్రీకృష్ణదేవరాయ సంస్థ గౌరవ అధ్యక్షులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, సివిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గురునాధరావు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ నారప శెట్టి శ్రీనివాసరావు, కరణం రాఘవరావు, సంగా తిరుపతిరావు మిడసల మల్లికార్జునరావు, పోతుల పెద వీరనారాయణ, కోవెలకుంట బాలకోటయ్య మద్దులూరి వెంకట సుబ్బారావు, సివియన్ ఇ.సి మెంబర్ కరేటి కిరణ్ బాబు, పి గోవర్ధన్ రెడ్డి, కుర్రా విజయ్ కుమార్, వేముల వెంకట మహేష్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# క్షయ నిర్ధారణ పరీక్షల్లో విజయనగరం టాప్

విజయనగరం : నివాస్ న్యూస్ ప్రతినిధి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో విజయనగరం జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. క్షయవ్యాధి నియంత్రణ ప్రత్యేక వందరోజుల ఉద్యమంలో దేశంలోనే అత్యధిక క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసిన జిల్లాగా గుర్తింపు పొందింది. క్షయ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని 347 జిల్లాల్లో వంద రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని గత ఏడాది డిసెంబరు 7న ప్రారంభించింది. ఈ ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలో విజయనగరం జిల్లా వందరోజుల టిబి నియంత్రణ కార్యక్రమానికి ఎంపికైంది. దీనిలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కలిగించడంతోపాటు క్షయవ్యాధి లక్షణాలు కలిగివున్న వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఆయా జిల్లాల్లో చేపట్టారు. వందరోజుల కార్యక్రమానికి ఎంపికైన 347 జిల్లాలన్నింటిలోకి విజయనగరంలోనే అత్యధికంగా 45,195 క్షయవ్యాధి నిర్ధారణ కోసం ట్రూనాట్ పరికరాల ద్వారా కఫం పరీక్షలు చేసి దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచినట్టు జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు.

# అన్నదాతకు అండగా టీడీపీ

**రైతులు ప్రోత్సహించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**రైతులకు యాభై శాతం రాయితీ పై వ్యవసాయ యంత్రాలు పంపిణీ**
**ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి**




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి రైతులను ప్రోత్సాహిస్తూ అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ని మండల వ్యవసాయ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు 50% రాయితీపై వ్యవసాయ యంత్రాలు పంపిణీ కార్యక్రమం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కావలి రూరల్ మండలనికి చెందిన 20 మంది రైతులకు 3,80,000 సబ్సిడీతో ట్రాక్టర్ల వ్యవసాయ యంత్రాలను అలాగే పదిమంది రైతులకు లక్ష 30 వేల రూపాయలు తో పైరు కు మందును పిచికారి చేసే పెట్రోల్ పంపులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి సబ్సిడీ యంత్రాలు పంపిణీ చేయకుండా మోసం చేసిందన్నారు.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం రోజుల్లోనే రైతులకు అండగా నిలిసిందన్నారు. అన్నదాతలను ప్రోత్సహిస్తూ అనేక విధాలుగా అభివృద్ధి పరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రైతులందరూ కూడా రుణపడి ఉన్నారన్నారు. కావలి రూరల్ మండలంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్క రైతుకి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ఇంకా ఎవరైనా రెండో విడతలో సబ్సిడీ యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈరోజు ఇలాంటి మంచి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టడం రైతులకు ఒక వరం అన్నారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్ , ఎంపీడీవో శ్రీదేవి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు,, ఏగూరి చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు,వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 29 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం విడవలూరు లో ఉన్న సినిమా హాల్ సెంటర్ నందుఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది 43 సంవత్సరాలుగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచి అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో వెలిగిన తెలుగుదేశం పార్టీ, కార్యకర్తల నిబద్ధత, పోరాటంతో దేదీప్యమానంగా వెలుగుతుంది. ఈ పసుపు జెండా ఎప్పటికీ తెలుగు గౌరవం, అభివృద్ధి, సంక్షేమం కోసం నిలిచింది.

# పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే రామరాజ్యాన్ని స్థాపించినది ఎన్టీఆర్

**ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి**
**మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**

నివాస్ న్యూస్ ప్రతినిధి ఆచంట :మార్చి 29: తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే రామరాజ్యాన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన ఆచంటలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక 48వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆచంటలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించిన జాతీయం అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు కృషిని ఆయన కొనియాడారు. ఢిల్లీ వీధుల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడాన్ని జీర్ణించుకోలేని ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పేదవాడికి కనీస అవసరాలు అయినా గూడు కూడు గుడ్డ అందించాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాల అందించిన రథసారథి ఎన్టీఆర్అని కొనియాడారు, చట్టసభల్లో బీసీలకు



రిజర్వేషన్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారు. ఐటీ సెక్టర్ను అభివృద్ధిపరిచి విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ ప్రజల మన్నంలో పొందారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఒక అద్వితీయమైన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజవర్గ టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు,మండల పార్టీ అధ్యక్షులు కేతమీరయ్య జడ్పిటిసి ఉప్పలపాడు సురేష్ బాబు ఎంపీపీ దిగిమర్తి సూర్య కుమారి, బీరానరసింహమూర్తి, గొడవర్తి శ్రీరాములు నెక్కంటి ప్రభాకర్, గణపతినీడి రామమోహన్, తమ్మినేడి ప్రసాద్, కేతా మురళి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావదినోత్సవం

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా దగదర్తి మండలం తడకలూరు గ్రామములో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి తెలుగు దేశం పార్టీ జెండా వేగురవేసారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశచరిత్రలో పార్టీ స్థాపించిన 6 నెలలో అధికారంలోకి వచ్చిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ కి చారిత్రాత్మక ఘట్టము అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో తడకలూరు టీడీపి ఉపాధ్యక్షులు బాలి బోయినభాస్కర్, మండలపార్టీ ప్రధానకార్యదర్శి చేజర్ల ఇబ్రిన్, తడకలూరు టీడీపి సీనియర్ నాయకుడు ఆత్మకూరు బాబులునాయుడు,పెళ్లూర్ వెంకటప్రసాద్,మైన్ స్కూల్ విద్యాకమిటీ ఛైర్మెన్ ఒంటేరు హరిక్రిష్ణ, శెట్టిపల్లి శ్రీకాంత్, పాల్గొన్నారు

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

శేరిలింగంపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా. వెంకటేష్ గౌడ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సామా. భూపాల్ రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జెపి నగర్ లోని విగ్రహానికి, సిద్ధిక్ నగర్ పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రజల ఆదరాభిమానాలను పొందుతూవస్తోంది అంటే అందుకు కారణం ఈ సమాజమే దేవాలయం, ఈ ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు, నిరుపేద ప్రజలను ఆర్థిక,రాజకీయ,సామాజిక రంగాలలో అభివృద్ధి పదంవైపు నడిపించాలని, ముఖ్యంగా స్త్రీలకు పురుషవతో సమానంగా హక్కులను కల్పిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఒక గొప్ప ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అదికొద్ది నెలల్లోనే గెలిచి అధికారంలోకి వచ్చి ప్రజల ఆదరాభిమామాలను పొందిన యుగ పురుషుడని అలాంటి ఎన్టీఆర్ ఆశయాలను తూచా తప్పక పాటిస్తూ తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పదం వైపు ఒక విజన్ తో పనిచేసి అభివృద్ధిని చేసి చూపిస్తున్న వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. కన్నతల్లి లాంటి మన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. అనంతరం కట్టా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కృషి ఉంటే సాధించలేనిది లేదు అని స్వర్గీయ నందమూరి తారక రామారావు , నారా



చంద్రబాబునాయుడు చెప్పడమే కాక చేసి చూపించారు అని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల మన్ననలను పొందుతూ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగ వాతావరణంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని ఇందుకు మియాపూర్ 108 డివిజన్ తెలుగు యువత నిర్వహించిన ఈ 43 కేజీల కేక్ కటింగ్ అనేది మామూలు విషయం కాదు అని ఇది తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులకు గొప్ప స్పూర్తిని కలగజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి యాదవ్ ,విజయ్ కృష్ణ, కోటేశ్వరరావు ,పోలిన సుబ్బారావు, అట్లూరి చిట్టిబాబు, ఆనంద్, ఈశ్వర్ గౌతమ్, శ్రవణ్ నల్లమల రమేష్ తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


## కృష్ణా మిల్క్ యూనియన్ బోనస్ ప్రకటన పట్ల పాల సంఘాల అధ్యక్షులు హర్షం

గుడ్లవల్లేరు(కృష్ణా)నివాస్ న్యూస్ ప్రతినిధిరైతు పక్షపాతిగా పేరుగాంచిన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బాసటగా నిలిచేందుకు 2024-2025 సంవత్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్ గా డిసెంబర్ 2024 మార్చి' 2025 మాసములకు గాను ఏప్రిల్ మాసములో 18 కోట్లు రూపాయలు ఇచ్చేందుకు పాలక వర్గము నిర్ణయము తీసుకొని ప్రకటించడం పట్ల మండల పరిధిలోని వివిధ పాల సంఘాల అధ్యక్షులు శనివారం హర్షం వ్యక్తం చేస్తు కఅష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ని పాలకవర్గ సభ్యులకు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబుకి మండల పరిధిలోనిపలు సంఘాల అధ్యక్షులు కఅతజ్ఞతలు తెలియజేశారు. మండల పరిధిలోని వేమవరం సంఘ నందు సంఘ అధ్యక్షలు అబ్దుల్ బషీర్ అధ్యక్షతన సమావేశం శనివారం మాట్లాడుతూ కఅష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో డైరీ మరింత అభివఅద్ధి పథంలో నడుస్తున్నది అని ,బుడమేరు వరద ముంపు సమయంలో 42 రోజులు విజయవాడ ఫ్యాక్టరీ



మూతబడి 24 కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ రెండు రూపాయలు లీటర్ కు పాల రేటు పెంచటం, క్రమం తప్పకుండా బోనస్ ఇస్తున్న కఅష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు గారికి పాలకవర్గం కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు .2024-2025 సంవత్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్ గా 18 కోట్లు రూపాయలను సమితి ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు అమ్మాయిని టాలెంట్ గుర్తించాల్సిందే..!



టాలీవుడ్ లో సైడ్ రోల్స్ తో పాటుగా చిన్న సినిమాల్లో హీరోయిన్ గా చేస్తూ మెప్పిస్తున్న భామ పూజిత పొన్నాడ. తెలుగు అమ్మాయి అయిన పూజిత రంగస్థలం లో ఆది పినిశెట్టి లవర్ గా కనిపించి అలరించింది. అందం అభినయం ఉన్నా సరే అమ్మడికి లక్ కలిసి రావట్లేదు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆడియన్స్ కి పెద్దగా రిజిస్టర్ అవ్వట్లేదు. వచ్చిన అర కొర అవకాశాలనే చేస్తూ కెరీర్ వెళ్లదీస్తుంది అమ్మడు. సినిమాల కన్నా ఫోటో షూట్స్ తో ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుంది పూజిత. అందుకే అమ్మడి సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా ఎక్కువగానే ఉన్నారు. తరచూ తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజిత. అయితే తన గ్లామర్ సైడ్ కన్నా తన క్యూట్ లుక్స్ తో ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు బీచ్ లో శారీ లుక్ లో ఫోటో షూట్ చేసింది. అది చూసిన కుర్రాళ్లు పూజిత నా హృదయ దేవత నువ్వే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ శారీలో వావ్ అనిపించేలా అమ్మడి అందాలు కేక పెట్టిస్తున్నాయి. సరైన ఛాన్స్ వస్తే చాలు తన టాలెంట్ ఏంటో చూపించాలని చూస్తున్న పూజిత పొన్నాడకి అలాంటి అవకాశం రావట్లేదని చెప్పొచ్చు. లాస్ట్ ఇయర్ ఓదెల రైల్వేస్టేషన్ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించిన పూజిత ఆకాశ వీధుల్లో అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ప్రస్తుతం రవితేజ రావణాసుర తో పాటుగా తమిళంలో భగవాన్ సినిమా చేస్తుంది పూజిత. తెలుగు అమ్మాయి కదా గ్లామర్ విషయంలో అడ్డు చెబుతుందేమో అనుకుంటే తను చేస్తున్న సినిమాల్లో లిప్ లాక్స్ ఇస్తూ ఫుల్ కోపరేట్ చేస్తుంది పూజిత. అలాంటిది స్టార్ ఛాన్స్ వస్తే రెచ్చిపోకుండా ఉంటుందా చెప్పండి. కానీ అలాంటి ఛాన్స్ ఒకటి ఇచ్చి ఆమెను ఎంకరేజ్ చేస్తే మాత్రం పూజిత నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది.

# 'పౌజీ' కోసం వాళ్లిద్దరి మధ్యా పోటీ!






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా భారీ లవ్ అండ్ వార్ పౌజీ ని హను రాఘవపూడి తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. 1800 ఏళ్ల కాలం నాటి పీరియాడిక్ స్టోరీలో అద్భుతమైన లవ్ స్టోరీని ఆవిష్కరి స్తున్నాడు. ఇందులో అందమైన ప్రేమ కథతో పాటు అంతకు మించి కళ్లు చెదిరే భారీ యాక్షన్ ఎపిసోడ్లు కూడా ఉంటున్నాయి. ఇందులో డార్లింగ్ కి ప్రభాస్ కి జోడీగా ఇమ్మాన్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే లాంచింగ్ రోజే అమ్మడు అభిమానుల మనసులు దొచేసింది. తన అందచందాలతో నెట్టింట సంచల నమైంది. అటుపై డాన్సులో తానెంత ప్రొఫెషనల్ అన్నది ఓ వీడియో ద్వారా అర్ధమైంది. అంతటి ట్యాలెం టెడ్ బ్యూటీ ఇంతకాలం ఎక్కడ ఉంది? అనే చర్చకు తెరి తీసిందంటే? ఇమాన్వీ పై ఏ రేంజ్ లో హై వచ్చిందో అర్ధమవుతుంది. ఇమాన్వీలో ఇవన్నీ చూసే హను ఛాన్స్ ఇచ్చాడన్నది అంతే వాస్తవం. కంటెంట్ లో ఏది బెస్ట్ అంటే..? అయితే ఇందులో సెకెండ్ లీడ్ కూడా ఒకటుంది. ఆ పాత్ర కోసం ఇప్పటికే మృణాల్ ఠాకూర్ ను పరి శీలిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. కానీ మృణాల్ నటిస్తే ఫ్రెష్ ఫీల్ రాదు ? అన్న ఆలోచనలోనూ హను ఉన్నాడుట. ఈ నేపథ్యంలోప్రత్యామ్నాయంగా బాలీవుడ్ బ్యూటీ దిశాపటానీని పరిశీలిస్తున్నారుట. కల్కి 2898 లో దిశా నటించిన సంగతి తెలిసిందే. తెరపై కనిపించింది కాసేపే అయినా ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసింది. ఈ నేపథ్యంలో మృణాల్ కంటే దిశా పటానీ అయితే బాగుంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. అయితే ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని సమాచారం. దీంతో మృణాల్-దిశా పటానీ మధ్య ఛాన్స్ విషయంలో పోటీ కనిపిస్తుంది. మృణాల్ ఠాకూరు కూడా ఇప్పటి వరకూ ప్రభాస్ తో నటించే ఛాన్స్ రాలేదు. అలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఇప్పుడా ఛాన్స్ వచ్చినట్లే వచ్చి చేజారుతున్నట్లు కనిపిస్తుంది.

## శ్రీలంక తీరంలో బికినీ బ్యూటీ వేషాలు

ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. ఇటీవల సమ్మర్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. దీంతో సెలబ్రిటీలంతా మాల్దీవుల ప్రయాణంలో ఉన్నారు. గోవా టూరిజం అంతకంతకు దిగజారుతోందని నివేదికలు ఉన్నా .. లక్షద్వీప్ టూరిజాన్ని డెవలప్ చేయాలని ప్రభుత్వం పూనుకున్నా.. మాల్దీవులకు డిమాండ్ తగ్గలేదు. ఒంటరి దీవుల్లో చిల్ అయ్యేందుకు తారలు ఆసక్తిగా ఉన్నారు. అయితే ఇతరులకు భిన్నంగా నేహా శర్మ ఇటీవల శ్రీలంక తీరంలో తళుక్కున మెరిపించింది. బ్లాక్ మోనోకినిలో హృదయాలను కొల్లగొట్టింది. బీచ్ లో అందమైన భంగిమలతో నేహా శర్మ చెలరేగిపోయింది. నేహా ఫిట్‌నెస్ ఫ్రీక్ అన్న సంగతి తెలిసిందే. జిమ్‌లు స్టూడియోల వెలుపల ఎక్కువగా కనిపిస్తుంది. ఇప్పుడు కూడా జిమ్ లో కసరత్తులు చేసాకే ఇలా బీచ్ లో ప్రత్యక్షమైంది. ప్రస్తుతం ఈ ఫోటోలను యువతరం వైరల్ గా షేర్ చేస్తున్నారు. ఈసారి సీక్వెల్‌లో చించేద్దాం! కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నేహా చివరిగా విజయ్ దేవరకొండఫ్యామిలీ స్టార్‌లో అతిథి పాత్రలో కనిపించింది. కానీ ఈ సినిమా ఫ్లాపైన సంగతి తెలిసిందే. టాలీవుడ్ బాలీవుడ్ లో కొన్ని పెద్ద సినిమాల్లో నటించినా కానీ నేహా శర్మ ఫేట్ మారలేదు. కాంపిటీషన్ లో ఈ భామ వెనకబడింది. నేటితరం చిల్లింగ్ గాళ్స్ రేసులో దూసుకుపోతున్నా, నేహా కేవలం మోడలింగ్ అసైన్ మెంట్స్ ఇన్ స్టా పోస్టులకు పరిమితమైంది. హేరాఫేరి 3 లో నటిస్తోందని కబురందినా కానీ ఈ సినిమా తాజా అప్ డేట్ అందలేదు.

## నివాస్ న్యూస్ సినిమా

# వీరమల్లుతో అందాల భామ.. అంతా సిద్ధం..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రిష్ కాంబోలో వస్తున్న భారీ బడ్జెట్ మూవీ హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. సినిమాలో ఇప్పటికే నిధి అగర్వాల్ జాక్వెలిన్ లాంటి అందాల భామలు నటిస్తుండగా మరో అందాల భామ నోరా ఫతేహి కూడా భాగం అవుతుందని తెలుస్తుంది. బాహుబలి సినిమాలో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఓ పక్క బాలీవుడ్ సినిమాలతో బిజీ బిజీగా ఉంటుంది. అయితే సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి ఏ చిన్న ఛాన్స్ వచ్చినా సరే కాదనకుండా చేస్తుంది అమ్మడు. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా లో కూడా నోరా ఫతేహి రిజిస్టర్ అయ్యే రోల్ లో నటిస్తుందని తెలుస్తుంది. ఈ నెల చివరన మొదలయ్యే షెడ్యూల్ లో నోరా పాల్గొంటుందని తెలుస్తుంది. ఆమెతో కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్ లో షూట్ చేస్తారని తెలుస్తుంది. వీరమల్లు సినిమాలో తన పాత్రతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని అలరించనుంది నోరా ఫతేహి. వచ్చిన ప్రతి ఛాన్స్ వదలకుండా చేస్తూ వస్తుంది నోరా. అందాల భామ బాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ లో అలరిస్తుంది. తెలుగులో కూడా అలాంటి ఛాన్స్ లే వస్తుండటంతో ఇక్కడ కూడా తన టాలెంట్ చూపిస్తుంది. ఇక వీరమల్లు లాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ లో నటించడం ఆమె కెరీర్ గ్రోత్ కి హెల్ప్ చేస్తుందని చెప్పొచ్చు. హరి హర వీరమల్లు సినిమా క్రిష్ ఎంతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. సినిమాలో ఫ్యాన్స్ అంతా సరికొత్త పవన్ కళ్యాణ్ ని చూస్తారని తెలుస్తుంది. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ కూడా మరో హైలెట్ అయ్యేలా జాగ్రత్త వహిస్తున్నారని తెలుస్తుంది. కొన్నాళ్లుగా షూటింగ్ వాయిదా పడుతుండగా ఈసారి పవన్ సినిమా పూర్తి చేసేందుకు పూర్తి డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. ఏ.ఎం.రత్నం నిర్మిస్తున్న ఈ సినిమా పవర్ స్టార్ ఫ్యాన్స్ అందరిని మెప్పించేలా చేస్తుందని అంటున్నారు. ఈ సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ కి కుదరకపోతే దసరాకి వాయిదా వేసే ఛాన్స్ ఉందని టాక్.